

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

PRGI NO: APTEL/26/A5450

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...






విజయవాడ మంగళవారం 8-09-2026 సంపుటి: 02 సంచిక : 69 వెల: 2 రూ పేజీలు :04 సంపాదకులు: కట్ట హిమ పావని

Vijayawada Tuesday, 8-09-2026 Volume :02 Issue: 69 RS: 2 Pages:04 Editor : Katta HimaPavani



Contact Number
9059328777




## ఏపీలో కొత్త పింఛన్లు!

- అక్టోబర్ నుంచి కొత్త పింఛన్ల మంజూరు
- నేటి నుంచి 16 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 17 నుంచి 21 వరకు ప్రాథమిక పరిశీలన
- 22 నుంచి 24 వరకు సమగ్ర పరిశీలన
- 25, 26 తేదీల్లో బడ్జెట్ ప్రతిపాదనలు
- సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు
- వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు అవకాశం
- రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల మందికి ప్రస్తుతం పింఛన్లు

**అమరావతి,**

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరుకు శ్రీకారం చుట్టింది. అక్టోబర్ నుంచి కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పథకం కింద కొత్త పింఛన్లు కోసం సోమవారం నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ నెల 16 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ నెల 17 నుంచి 21 వరకు దరఖాస్తులపై ప్రాథమిక పరిశీలన, 22 నుంచి 24 వరకు సమగ్ర పరిశీలనతో పాటు శాఖాపరమైన ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించనున్నారు. అనంతరం అర్హతలను నిర్ధారించి పింఛన్లు మంజూరుపై నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో రెండు రోజులపాటు బడ్జెట్ ప్రతిపాదనలు

-మిగతా 2 లో

## ప్రతి ఎకరాకూ సాగునీరు

### తెలుగుతల్లికి జలహారతి



- సాగునీటి ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేస్తాం
- 'వాటర్‌మేన్'గా గుర్తింపు రావడం సంతోషంగా ఉంది
- కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు గౌరవం
- 2029లో 2024 కంటే మెరుగైన ఫలితాలు సాధించాలి
- వైసీపీ ఫేక్ ప్రచారానికి వాస్తవాలతో గట్టిగా సమాధానం ఇవ్వాలి
- టీడీపీ లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో సీఎం చంద్రబాబు

**అమరావతి,**

పోలవరం సహా రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి ఇస్తామని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, జల సంరక్షణపై చేస్తున్న కృషికి 'వాటర్ మేన్'గా ఎకనామిక్ టైమ్స్ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎన్టీఆర్ భవన్‌లో జరుగుతున్న రెండు రోజుల టీడీపీ లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో పార్టీ నేతలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. పొలిటికల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూ పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన కార్యకర్తలకు పూర్తి గౌరవం ఇస్తున్నామని తెలిపారు. ప్రజల ఓటే పార్టీ పని తీరుకు గీటురాయిగా ఉండాలని, 2029లో 2024 కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రతి

-మిగతా 2 లో




## శీతాకాలం వరకు రష్యాతో యుద్ధం

- యుద్ధంపై జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు
- కీవ్‌లో అమెరికా ప్రతినిధులతో భేటీ
- శాంతి చర్చల్లో పెద్దగా ముందడుగు లేదు
- యూరప్ మద్దతుపై ఉక్రెయిన్ ఆశలు
- గగనతల రక్షణకు ప్రత్యేక సహాయ ప్యాకేజ
- ఇంధనం, ఎల్ఎన్‌జీ సరఫరాపైనా దృష్టి
- భూభాగ సమస్యపై జెలెన్స్కీ స్పష్టత
- మరోసారి సమావేశానికి అంగీకారం
- రాజీ తప్పదన్న అమెరికా ప్రతినిధులు




## అఫ్గానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూకంపం

- తెల్లవారుజామున 5:36 గంటలకు ప్రకంపనలు
- 130 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని ప్రకటన
- లోతు ఎక్కువగా ఉండటంతో పరిమిత ప్రభావం
- భూకంప కార్యకలాపాలపై కొనసాగుతున్న పర్యవేక్షణ
- తీవ్రత, లోతు, సమయాన్ని వెల్లడించిన ఎన్‌సీఎస్
- భారీ నష్టం జరగలేదని అధికారుల స్పష్టీకరణ

## ఆడవారిని కించపరిస్తే సహించేదిలేదు





- అసభ్య పదజాలంతో విమర్శలు సరికాదు
- మహిళల్ని అవమానిస్తే చట్టం ఊరుకోదు
- మనందరి ఇళ్లలో తల్లి, అక్కాచెల్లెళ్లు ఉన్నారు
- అలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు ని వారిని గుర్తుచేసుకోండి
- ఉదయనిధి స్టాలిన్‌కు సీఎం విజయ్ పరోక్ష హెచ్చరిక
- త్రిషపై వ్యాఖ్యల వివాదానికి ఘాటుగా ప్రతిస్పందన

## నేపాల్ మరణాలు 1,355





- దాదాపు 5 వేల మంది ఆచూకీ గల్లంతు
- 13,396 మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపులో తీవ్ర ఇబ్బందులు
- డీఎన్ఏ నమూనాలతో మృతుల గుర్తింపు
- వెయ్యికిపైగా అనామక మృతదేహాలకు అంత్యక్రియలు
- సొరంగాల్లో చిక్కుకున్న వారి కోసం గాలింపు
- భారత్, చైనా నిపుణుల సహాయక చర్యలు
- చైనా, టిబెట్‌లోనూ భారీ ప్రాణనష్టం




## పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ ఫిక్సింగ్ కలకలం..

- ఇద్దరు ఆటగాళ్ల ఫోన్లు స్వాధీనం!
- ఫిక్సింగ్ కోణంలో పీసీబీ అంతర్గత దర్యాప్తు
- లార్డ్స్ టెస్టు ఓటమి తర్వాత పరిణామాలపై అనుమానాలు
- కోచింగ్ సిబ్బందిపై వేటు.. ఏడుగురు ఆటగాళ్లకు ఉద్వాసన
- సెలక్షన్ ప్యానెల్ నుంచి తప్పుకున్న మిస్బా ఉల్ హక్
- ఇమామ్ గాయం తీరుపై అకిబ్ జావేద్ అనుమానం
- 2010 లార్డ్స్ టెస్టులోనూ ఫిక్సింగ్ కలకలం
- సల్మాన్ భట్, ఆసిఫ్, ఆమిర్ కెరీర్లను దెబ్బతీసిన ఫిక్సింగ్

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు







## బీజేపీ 'చలో అసెంబ్లీ'

- విడతల వారీగా ముట్టడికి ముందుకు
- అడ్డుకున్న పోలీసులు.. వాగ్వాదం... తోపులాట
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్ట్
- రోడ్డుపై పడుకుని వాహనాన్ని అడ్డుకున్న కార్యకర్తలు
- విరిగిన ఇద్దరు కార్యకర్తల చేతులు
- జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షునికి తీవ్ర గాయాలు
- ఆమ్ ఆద్మీ మహిళా కార్యకర్త ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్,**

తెలంగాణ వర్షాకాల సమావేశాల వేళ బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్కు వద్ద అమరవీరుల స్మారకానికి నివాళులు అర్పించిన అనంతరం బీజేపీ ఎంపీ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. అసెంబ్లీ వైపు వెళ్లకుండా పోలీసులు రాంచందర్‌రావు నాయకత్వంలోని బీజేపీ శ్రేణులను అడ్డుకోవడంతో పబ్లిక్ గార్డెన్స్ పరిసర ప్రాంతాలు ఒక్కసారిగా రణరంగంగా మారాయి. సరూర్‌నగర్ మాజీ కార్పొరేటర్

-మిగతా 2 లో

## టీడీపీయే సుప్రీం

### పార్టీ పనికే తొలి ప్రాధాన్యం

- పార్టీ పదవుల్లో ఉన్నవారిని మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందే
- టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దిశా నిర్దేశం
- సంస్థాగత బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో చర్చ



**ఏపీ బ్యూరో :**

పార్టీనే సర్వోన్నతమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ పదవుల్లో ఉన్నవారిని మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనన్నారు. పార్టీ ఏదైనా పని అప్పగిస్తే దానికే అత్యధిక ప్రాధాన్యమిచ్చి పూర్తి చేయాలని సూచించారు. పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అమరావతిలో నిర్వహించిన టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఉండదనే విషయాన్ని ప్రతి ఒక్కరూ నిరంతరం గుర్తుంచుకోవాలని సూచించారు. "క్వాంటం టవర్స్ కు సంబంధించి ఓ కార్యక్రమం ఉందని నన్ను ఆహ్వానించారు. అదే సమయంలో పార్టీ నాకు ఓ పని అప్పగించింది. అందుకే ఆ కార్యక్రమానికి నేను రానని స్పష్టం చేశాను" అని లోకేష్ తెలిపారు. పార్టీ ఇచ్చిన పని

-మిగతా 2 లో

# శీతాకాలం వరకు రష్యాతో యుద్ధం

- యుద్ధంపై జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు
- కీవ్‌లో అమెరికా ప్రతినిధులతో భేటీ
- శాంతి చర్చల్లో పెద్దగా ముందడుగు లేదు
- యూరప్ మద్దతుపై ఉక్రెయిన్ ఆశలు
- గగనతల రక్షణకు ప్రత్యేక సహాయ ప్యాకేజీ
- ఇంధనం, ఎల్ఎన్‌జీ సరఫరాపైనా దృష్టి
- భూభాగ సమస్యపై జెలెన్స్కీ స్పష్టత
- మరోసారి సమావేశానికి అంగీకారం
- రాజీ తప్పదన్న అమెరికా ప్రతినిధులు




కీవ్

అమెరికా ప్రతినిధులతో చర్చల తర్వాత రష్యాతో యుద్ధం శీతాకాలం వరకు కొనసాగే అవకాశం ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ హెచ్చరించారు. ఆదివారం కీవ్‌లో అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్లతో చర్చలు జరిపిన తర్వాత రష్యాతో యుద్ధం ప్రస్తుతం శీతాకాలం వరకు కొనసాగేలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇరుపక్షాలు చర్చలను సానుకూలంగా అంచనా వేసినప్పటికీ యుద్ధం ముగింపుపై పెద్ద పురోగతి ప్రకటించలేదు. విట్‌కాఫ్, కుష్నర్ మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలిసిన మరుసటి రోజు మొదటిసారి కీవ్‌కు వచ్చారు. అమెరికా భాగస్వాములతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ఆశిస్తున్నామని, యుద్ధం శీతాకాలం వరకు కొనసాగితే యూరోపియన్ భాగస్వాముల మద్దతుపై ఆధారపడతామని జెలెన్స్కీ చెప్పారు. శీతాకాలపు సహాయ ప్యాకేజీలో గగనతల రక్షణ, ఇంధన సహాయం, అమెరికా ద్రవీకృత సహజ వాయువు వినియోగం ఉంటాయని తెలిపారు. భూభాగ సమస్యలు నాయకుల స్థాయిలోనే పరిష్కారం కావాలని జెలెన్స్కీ పునరుద్ఘాటించారు. త్వరలో మరోసారి సమావేశం కావడానికి ఉక్రెయిన్, అమెరికా, యూరప్ అధికారులు అంగీకరించారని తెలిపారు. ఇరుపక్షాలూ రాజీపడాల్సి ఉంటుందని, అర్థవంతమైన చర్చలు జరిగాయని, శాంతి పరిష్కారానికి అవసరమైన అంశాలు ఉన్నాయని విట్‌కాఫ్ అన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాలుగేళ్లకు పైగా కొనసాగుతోంది.

## అఫ్ఘానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూకంపం

- తెల్లవారుజామున 5:36 గంటలకు ప్రకంపనలు
- 130 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం
- ప్రాణ, ఆస్తి నష్టం లేదని ప్రకటన
- లోతు ఎక్కువగా ఉండటంతో పరిమిత ప్రభావం
- భూకంప కార్యకలాపాలపై కొనసాగుతున్న పర్యవేక్షణ
- తీవ్రత, లోతు, సమయాన్ని వెల్లడించిన ఎన్‌సీఎస్
- భారీ నష్టం జరగలేదని అధికారుల స్పష్టీకరణ



అఫ్ఘానిస్థాన్‌లో సోమవారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 5:36:23 గంటలకు భూమి కంపించింది. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 4.1 తీవ్రతగా నమోదైంది. చీజూ సమాచారం ప్రకారం, భూకంప కేంద్రం భూమికి 130 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించారు. దీని భౌగోళిక స్థానం 36.114లక్షల ఉత్తర అక్షాంశం, 70.820లక్షల తూర్పు రేఖాంశంగా నమోదైంది. భూకంపం కేంద్రం చాలా లోతులో ఉండటంతో దాని ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ ప్రకంపనలకు సంబంధించి ప్రస్తుతం ఎలాంటి అదనపు ప్రభావ వివరాలను అధికారులు వెల్లడించలేదు.

ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం లేదు

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. స్థానికంగా ఎలాంటి భారీ నష్టం సంభవించినట్లు కూడా నివేదికలు వెలువడలేదు. భూకంపం తీవ్రత 4.1గా నమోదైనప్పటికీ, దాని కేంద్రం భూమికి 130 కిలోమీటర్ల లోతులో ఉండటం వల్ల ప్రకంపనల ప్రభావం పరిమితంగా ఉండే అవకాశం ఉంది. భారత ప్రభుత్వానికి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ దేశంతో పాటు పరిసర ప్రాంతాల్లో చోటుచేసుకునే భూకంప కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. భూకంపం సంభవించినప్పుడు దాని తీవ్రత, సమయం, లోతు, భౌగోళిక స్థానం వంటి వివరాలను చీజూ వెల్లడిస్తుంది. అఫ్ఘానిస్థాన్‌లో నమోదైన తాజా భూకంపానికి సంబంధించిన వివరాలను కూడా ఇదే విధంగా ప్రకటించింది. ప్రస్తుతం ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే భూకంప కార్యకలాపాలపై సంబంధిత సంస్థలు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.

## బీజేపీ 'చలో అసెంబ్లీ'

(మొదటి తరువాయి)

ఆకుల శ్రీవాణితోపాటు ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ నేత సామ రంగారెడ్డి తదితరులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. రోడ్డుపై బైఠాయించేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. బీజేపీ కార్యకర్తలు విడివిడిగా, వ్యూహాత్మకంగా వివిధ మార్గాల గుండా అసెంబ్లీకి రావడంతో పోలీసులు వారిని నిలువరించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ఎట్టకేలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈక్రమంలో ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను తరలిస్తుండగా బీజేపీ ఎంపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని తీసుకెళ్తున్న పోలీసు వాహనంపై బీజేపీ ఎంపీ, రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో పోలీసులు ఆయనను కిందకు లాగేశారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో పలువురు బీజేపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు కార్యకర్తల చేతులు విరగడంతో వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జనగామ జిల్లా బీజేపీ అధ్యక్షుడు చౌడ రమేష్ సున్నిత అవయవాలకు గాయాలు తగలడంతో ఆయన స్పృహ తప్పి పడిపోయారు. అమీర్‌పేట కార్పొరేటర్ సరళ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్ర భాగాడ్ కాలికి తీవ్ర గాయాలు అయ్యాయి.

నిరుద్యోగ జేఏసీ ముట్టడితో ఉద్రిక్తత

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ విపక్షాలతోపాటు వివిధ ప్రజా సంఘాలు తలపెట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమంతో హైదరాబాద్‌లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అసెంబ్లీని ముట్టడించేందుకు నిరుద్యోగ జేఏసీ నాయకులు యత్నించారు. అయితే పటిష్ట బందోబస్తును ఛేదించుకుని అసెంబ్లీ వైపు వెళ్లిన ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాలు, నిరుద్యోగ జేఏసీ, పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనల నేపథ్యంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో గంటల కొద్దీ తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అసెంబ్లీ ముట్టడికి ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా నేత హేమ జ్వాలా యత్నించి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, పోలీసులు ఆమెను అడ్డుకుని అదుపులోకి తీసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# ప్రతి ఎకరాకూ సాగునీరు

(మొదటి తరువాయి)

నాయకుడు, కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కార్యకర్తే పార్టీకి బలం**

పార్టీ బలంగా ఉండాలంటే కార్యకర్త బలంగా ఉండాలని చంద్రబాబు అన్నారు. క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తూ పాలిట్ బ్యూరో, చట్టసభల్లో అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. కూటమి ఐక్యత కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఫోటోలు, ఫ్లెక్సీల విషయంలో వివాదాలకు దూరంగా ఉండి కూటమిగా కలిసి ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు సూచించారు. చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకువెళ్లడం కూడా ముఖ్యమని అన్నారు. ప్రజా ప్రతినిధులు సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, సమర్థ నాయకత్వంతో ప్రజలకు మరింత సేవ చేయాలని దిశానిర్దేశం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో తన జన్మ ధన్యమైందని చంద్రబాబు అన్నారు. కృష్ణా జలాలను చూసి రాయలసీమ ప్రాంత ప్రజల కళ్లల్లో ఆనందభాష్పాలు వచ్చాయని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. భోగాపురం విమానాశ్రయం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ప్రారంభోత్సవాల్లో ప్రజలు భాగస్వాములయ్యారని గుర్తుచేశారు.

**'వాటర్‌మేన్'కు అభినందన**

కాన్క్లేవ్‌లో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. చంద్రబాబును 'సీఈఓ' నుంచి 'వాటర్‌మేన్'గా అభివర్ణిస్తూ ఎకనామిక్ టైమ్స్ ప్రచురించిన కథనంపై అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. సాగునీటి ప్రాజెక్టులు, జల సంరక్షణకు చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. పోలవరం, వెలిగొండ, పట్టిసీమ, హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీరు అందించే దిశగా సీఎం పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని కూడా ప్రస్తావించారు. జలధార కార్యక్రమం ద్వారా భూగర్భజలాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. సాగునీటి రంగంలో ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి టీడీపీ నేతలంతా స్టాండింగ్ ఓవేషన్‌తో అభినందనలు తెలిపారు.

**నాయకత్వానికి టీడీపీ చిరునామా**


నాయకత్వానికి టీడీపీ కేర్ ఆఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, వర్తమానాన్ని అర్థం చేసుకుని భవిష్యత్తును అంచనా వేయాలని సూచించారు. గత పాలకులు రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని విమర్శించిన చంద్రబాబు.. ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా ప్రజల మద్దతు పొందామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను సమతుల్యం చేస్తూ పాలన సాగిస్తున్నామని చెప్పారు. పోలవరం, అమరావతిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని, రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. డేటా ఇంటిగ్రేషన్‌తో పౌరసేవలను సులభతరం చేశామని, భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**ఫేక్ ప్రచారానికి ఫ్యాక్ట్స్‌తో కౌంటర్**

వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దని చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలతో గట్టిగా సమాధానం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రత్యర్థుల విమర్శలకు వాస్తవాలను ప్రజలకు వివరించే బాధ్యత పార్టీ నాయకులపై ఉందన్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వారు మరింతగా ఎదిగేందుకు పార్టీ పూర్తిగా సహకరిస్తుందని, వారు కూడా అదే స్థాయిలో పనిచేసి ప్రజలకు మరింత సేవ చేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# ఆడవారిని కించపరిస్తే సహించేదిలేదు

- అసభ్య పదజాలంతో విమర్శలు సరికాదు
- మహిళల్ని అవమానిస్తే చట్టం ఊరుకోదు
- మనందరి ఇళ్లలో తల్లి, అక్కాచెల్లెళ్లు ఉన్నారు
- అలాంటి వ్యాఖ్యలు చేసేటప్పుడు వారిని గుర్తుచేసుకోండి
- ఉదయనిధి స్టాలిన్‌కు సీఎం విజయ్ పరోక్ష హెచ్చరిక
- త్రిషపై వ్యాఖ్యల వివాదానికి ఘాటుగా ప్రతిస్పందన



చెన్నై: మహిళల పట్ల అవమానకర, అసభ్య భాషను సహించేది లేదని తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ స్పష్టం చేశారు. సోమవారం రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతూ రాజకీయ విమర్శ సరైనదే కానీ మహిళలపై అపవాదు మాటలు, ద్వంద్వార్థ వ్యాఖ్యలు ఉండకూడదని హెచ్చరించారు. తన రాజకీయ విజయానికి మహిళలే ప్రధాన కారణమని ఆయన అన్నారు. మాట్లాడే స్వేచ్ఛ అందరికీ ఉందని, కానీ దాన్ని ఎలా వాడుకుంటున్నామో ఆలోచించాలని చెప్పారు. రాజకీయ కారణాలతో ప్రజలను, మహిళలను, ఇతరులను తక్కువ చేసి మాట్లాడవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల తమిళనాడులో అసభ్యత, ద్వేషం నదిలా ప్రవహిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలపై అపవాదు, ద్వంద్వార్థ, త్రివిధార్థ మాటలు పలికేవారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఇంట్లో తల్లులు, సోదరీమణులు ఉన్నారని గుర్తుంచుకుని మాట్లాడాలని కోరారు. మహిళలపై అసభ్య, అవమానకర వ్యాఖ్యలు చేసినవారిపై చట్టం తన మార్గంలో సాగుతుందని హెచ్చరించారు. నటుడిగా ఉన్నప్పుడు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తనను ఈ స్థాయికి తీసుకువచ్చింది ప్రజలేనని, ఇంట్లోని మహిళలు కీలక పాత్ర పోషించారని విజయ్ చెప్పారు. కఠిన రాజకీయ విమర్శ ఉండవచ్చు, కానీ మహిళలపై అపవాదు మాటలు ఉండకూడదని మళ్లీ నొక్కి చెప్పారు. ఆగస్టులో కావేరి నిరసన సభలో నటి త్రిషపై విపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసినట్లు ఆరోపణలున్న ద్వంద్వార్థ వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో విజయ్ పై వ్యాఖ్యలు చేశారు. ఉదయనిధి పేరు చెప్పకపోయినా, ఆ సంఘటన నేపథ్యంలోనే ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆ వీడియోను కత్తిరించి తప్పుగా చూపించారని డిఎంకే పార్టీ ఆరోపించింది. త్రిష పేరును ఉదయనిధి ప్రస్తావించలేదని పార్టీ వాదించింది. తంజావూరులో జరిగిన సభలో మద్దతుదారులు నటి పేరు నినాదాలు చేసిన తర్వాత ఉదయనిధి సూచనప్రాయంగా మాట్లాడారని ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో ఆయనను అదుపులోకి తీసుకుని తర్వాత జామీనుపై విడుదల చేశారు. కొన్ని నివేదికల ప్రకారం విజయ్ 1989లో శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఎదుర్కొన్న అవమానాన్ని కూడా ప్రస్తావించారు. మహిళలపై అసభ్య మాటలు, అపవాదు, ద్వంద్వార్థ పదాలు తప్పని ఆయన అన్నారు. యాభై ఏళ్లు ఓటు వేసిన ప్రజలే ఇప్పుడు ఓటు వేయకపోతే వారికి మంచి మరణం కూడా ఉండదని కొందరు మాట్లాడుతున్నారని విమర్శించారు. టీవీకే అధినేత విజయ్ ఈ ఏడాది తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. మహిళలు, పిల్లల రక్షణ తన ప్రభుత్వ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రజలు ప్రతి మాటను గమనిస్తున్నారని, మహిళలను అవమానిస్తే చట్టం చర్య తీసుకుంటుందని హెచ్చరించారు.

## పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ ఫిక్సింగ్ కలకలం..

లండన్

పదహారేండ్ల క్రితం పాకిస్థాన్ క్రికెట్‌ను కుదిపేసిన 'ఫిక్సింగ్' కలకలం మరోసారి ఆ జట్టు మెడకు చుట్టుకుందా? ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో రెండో టెస్టులో బాబర్‌సేన దారుణ ఓటమి అనంతరం జరుగుతున్న పరిణామాలూ ఆ దిశగానే సాగుతున్నాయి. మ్యాచ్ ముగిశాక ఉన్నట్టుండి కోచింగ్ సిబ్బందిపై వేటు, ఏడుగురు ఆటగాళ్లను వెనక్కి పిలిపించడం, సెలక్షన్ ప్యానెల్ నుంచి మిస్బా ఉల్ హక్ తప్పుకోవడానికి తోడు తాజాగా 'మ్యాచ్ ఫిక్సింగ్' కోణంలోనూ వార్తలు వెలువడుతున్నాయి.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సైతం ఇద్దరు ఆటగాళ్ల ఫోన్లను తమ స్వాధీనంలోకి తీసుకోవడమే గాక అంతర్గత దర్యాప్తునకు ఆదేశించడం ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది. పీసీబీలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మాజీ క్రికెటర్ అకిబ్ జావేద్ స్పందిస్తూ.. 'ఇమామ్ గాయం అనుమానాలకు తావిస్తున్నది. ఈ విషయంపై కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. దీనిపై సమగ్ర విచారణ జరగాలి' అని చెప్పాడు. 2010లో ఇదే లార్డ్స్ టెస్టులో నాటి సారథి సల్మాన్ భట్, బౌలర్లు మహ్మద్ ఆసిఫ్, మహ్మద్ ఆమిర్ ఫిక్సింగ్‌కు పాల్పడి కెరీర్‌లను నాశనం చేసుకున్న విషయం విదితమే.

# ఏపీలో కొత్త పింఛన్లు!

సమర్పించనున్నారు. ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంటనే పింఛన్లు మంజూరు ప్రక్రియ ప్రారంభం కానుంది.

**సచివాలయాల్లో దరఖాస్తులు**

కొత్త పింఛన్లు కోసం దరఖాస్తులను స్థానిక సచివాలయాల్లో స్వీకరించనున్నారు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. ప్రధానంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు పింఛన్లు మంజూరు చేయనున్నారు. అర్హత కలిగిన వారు అవసరమైన పత్రాలతో తమకు సమీపంలోని సచివాలయాలకు వెళ్లి దరఖాస్తులు సమర్పించవచ్చు. అనంతరం క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన నిర్వహిస్తారు. అర్హత ఉన్నట్లు నిర్ధారణ అయితే ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయనుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయి. గత కొంతకాలంగా కొత్త పింఛన్లు మంజూరు లేకపోవడంతో అర్హులైన పలువురు ఎదురుచూస్తున్నారు. తాజా నిర్ణయంతో వారందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశం లభించనుంది.

**స్థానిక ఎన్నికల వేళ..**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్త పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినప్పటికీ కొత్త పింఛన్లు మంజూరు కోసం అర్హులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొత్త పింఛన్లు ప్రక్రియను ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ పింఛన్లు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కొత్త పింఛన్లు మంజూరు ప్రకటనతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఇప్పటికే పలుచోట్ల సచివాలయాలకు అర్హులు చేరుకుని వివరాలు తెలుసుకుంటున్నారు.

## టీడీపీయే సుప్రీం

ఎంత ముఖ్యమైనదైనా, దానికి ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు బీ-ఫారం ఇవ్వకపోతే ఎవరూ మంత్రులు, ఎమ్మెల్యేలు కాలేరని గుర్తుచేశారు. పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. అందువల్ల పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

కార్యక్రమాలపై నిరంతర సమీక్ష..

నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయో నిరంతరం సమీక్షించుకోవాలని లోకేష్ సూచించారు. పార్టీ కార్యక్రమాల వివరాలను 'మై-టీడీపీ' యాప్‌లో పూర్తిగా అప్‌డేట్ చేస్తున్నామని తెలిపారు. నమోదువుతున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని కార్యక్రమాల నిర్వహణ, పార్టీ పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలని సూచించారు.

# నేపాల్ మరణాలు 1,355

- దాదాపు 5 వేల మంది ఆచూకీ గల్లంతు
- 13,396 మందిని రక్షించిన సహాయక బృందాలు
- మృతదేహాల గుర్తింపులో తీవ్ర ఇబ్బందులు
- డీఎన్ఏ నమూనాలతో మృతుల గుర్తింపు
- వెయ్యికిపైగా అనామక మృతదేహాలకు అంత్యక్రియలు
- సొరంగాల్లో చిక్కుకున్న వారి కోసం గాలింపు
- భారత్, చైనా నిపుణుల సహాయక చర్యలు
- చైనా, టిబెట్‌లోనూ భారీ ప్రాణనష్టం



ఖాట్మండ్

నేపాల్ వరదల్లో మృతుల సంఖ్య 1,355కి చేరగా, సుమారు 5,000 మంది ఇంకా తప్పిపోయారు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నేపాల్‌లో ఆగస్టు 26న నేపాల్, టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు, రాతి హిమపాతం వల్ల ప్రారంభమైన ఆకస్మిక వరదల్లో సోమవారానికి మరణాల సంఖ్య 1,355కి పెరిగింది. జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ ప్రాధికార సంస్థ ప్రకారం 4,996 మంది ఆచూకీ తెలియడంలేదు. వీరిలో కనీసం 589 మంది విదేశీయులు ఉన్నారు. ఇప్పటివరకు 13,396 మందిని రక్షించారు. చిత్వన్ జిల్లాలో 363 మృతదేహాలు, నావల్పరాసి తూర్పులో 222, నావల్పరాసి పశ్చిమంలో 221, నువాకోట్‌లో 197, రసువాలో 169, గోర్ఖాలో 75, ధాడింగ్‌లో 70, తనహుంలో 38 మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను గుర్తించడం పెద్ద సవాలుగా మారింది. సోమవారం నాటికి 98 మృతదేహాలను మాత్రమే గుర్తించి కుటుంబాలకు అప్పగించారు. చాలా మృతదేహాలు ప్రవాహంలో కొట్టుకుపోయి దెబ్బతిని, కుళ్లిపోయి లేదా భాగాలుగా మాత్రమే లభించాయి. తప్పిపోయిన వారి బంధువుల నుంచి డీఎన్ఏ నమూనాలు సేకరిస్తున్నారు. వెయ్యికి పైగా గుర్తు తెలియని మృతదేహాలను డీఎన్ఏ నమూనాలు తీసిన తర్వాత ఖననం చేశారు. జలవిద్యుత్ ప్రాజెక్టుల సొరంగాల్లో ఇంకా చిక్కుకున్న వారి కోసం భారత్, చైనా నిపుణులు సహాయం చేస్తున్నారు. చైనా వైపు కనీసం 43 మంది మరణించగా, టిబెట్‌లో 500 మందికి పైగా తప్పిపోయారు.

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు

- పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు
- నిబంధనల ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టీకరణ
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై విచారణ
- బాధ్యులపై చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని డీజీపీకి సూచన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# హామీల అమలేది..? ప్రజలకు సమాధానం చెప్పాలి

**-కాంగ్రెస్ 'వెయ్యి రోజుల పాలన'పై కౌకుంట్లలో బీఆర్ఎస్ నిరసన.. రోడ్డుపై ధర్నా**

**-ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్.. ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం**

**దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని** కౌకుంట్ల మండలం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం వరుసగా ఆరో రోజుకు చేరుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ 'వెయ్యి రోజుల పాలన'లో ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపిస్తూ గులాబీ శ్రేణులు నిరసనకు దిగాయి. ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశాయి. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా వాటిని ఆచరణలోకి తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించి హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

**ధర్నాలో మాజీ ఎమ్మెల్యే కుమార్తె పాల్గొనడం**



కౌకుంట్లలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కుమార్తె ఆలా ప్రీతి రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ హామీల అమలుపై తమ డిమాండ్లను వెల్లడించారు.

ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు మరో అడుగు ముందుకేశారు. కేవలం నిరసన కార్యక్రమానికే పరిమితం కాకుండా ప్రజావాణి వేదికగా తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**ప్రజావాణిలో ఎంపీడీవోకు వినతిపత్రం**

కౌకుంట్ల మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, ఆయా అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే తమ ఆందోళనల ఉద్దేశమని తెలిపారు. వరుసగా ఆరు రోజులుగా కొనసాగుతున్న ఈ నిరసన కార్యక్రమం ద్వారా కౌకుంట్ల మండలంలో రాజకీయ వేడి నెలకొంది. ఒకవైపు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రశ్నలు సంధిస్తుండగా, మరోవైపు ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి వినతిపత్రం అందించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గులాబీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# 9వ తేదీ నుంచి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 9వ మాసోత్సవాలు

**ఉరవకొండ రూరల్, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని** ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు 9వ మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు సీడీపీవో డా. బి.ఎన్. శ్రీదేవి తెలిపారు.మాసోత్సవాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించడంతో పాటు, చిన్నారులకు అందించే పోషకాహారం, వారి వృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. పిల్లల ఎత్తు, బరువును నమోదు చేసి వృద్ధి లోపాలను గుర్తించడం, రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం మాత్రల వినియోగంపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు.



గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించనున్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ-స్కూల్ కార్యకలాపాలతో పాటు పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నారు. కిశోర బాలికలకు పోషణ, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించనున్నారు. బాల్య వివాహాల నివారణ, బాలల హక్కులు, పోక్సో చట్టంపై కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.తల్లిదండ్రులు పిల్లలకు సమతుల్య ఆహారం అందించేలా అవగాహన కల్పించడంతో పాటు, గ్రామస్థాయిలో పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రజల్లో సానుకూల అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సీడీపీవో తెలిపారు.మాసోత్సవాలను విజయవంతం చేసేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. 'ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- బలమైన కుటుంబం' అనే లక్ష్యంతో ప్రతి కుటుంబానికి పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే 9వ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశ్యమని డా. బి.ఎన్. శ్రీదేవి పేర్కొన్నారు.

## నాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలి

**-ఆత్మకూరు డీఎస్పీ రాంజీ నాయక్**

**-మద్యం తాగి అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు..**

**-మండపాల వద్ద సీసీ కెమెరాలు, అనుమతులు తప్పనిసరి..**


**-నందికొట్కూరులో పీస్ కమిటీ సమావేశం**



**నందికొట్కూరు, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని )** :నందికొట్కూరు ప్రశాంతతకు నిలయమని, రాబోయే వినాయక చవితి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా, సామరస్య పూర్వక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ రాంజీ నాయక్ పిలుపునిచ్చారు. నందికొట్కూరు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో సోమవారం వినాయక చవితి పీస్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ రాంజీ నాయక్ శాంతిభద్రతల పరిరక్షణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందికొట్కూరు పట్టణంలో ప్రజలంతా ఎప్పటినుంచో ఐకమత్యంతో జీవిస్తున్నారని గుర్తుచేశారు. ఉత్సవాల వేళ ఎవరూ వ్యక్తిగత కక్షలు, ద్వేషాలకు తావివ్వకుండా కలిసికట్టుగా పండుగ నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి కాలనీల్లో అల్లర్లు సృష్టించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం: చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఉగ్రవాదుల తరహాలో 'హిట్--రన్--హైడ్' రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రతి ఆరోపణకు ఫ్యాక్ట్‌తో సమాధానం చెప్పాలని, సోషల్ మీడియాలో ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యమని తెలిపారు. తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణిస్తూ వచ్చిన కథనంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు చంద్రబాబుకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవం ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు కూటమి ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, 2029లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని నేతలకు సూచించారు.



## ఆ రెండు ఫ్యాక్షన్ పార్టీలే.. ప్రజలకు గోరంత, తమకు కొండంత వాటి ఎజెండా

**-మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి**

**-కొత్త పార్టీ పెట్టడానికి ముందు ప్రజల సమస్యలు వివరిస్తానని వెల్లడి**

**-ఏపీలో వైసీపీ, టీడీపీ, జనసేనలకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శ**

**-రాష్ట్రంలో రెండు పార్టీల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపణ**

**-రాష్ట్ర సంపదను దోచుకోవడమే ఆ పార్టీల ఎజెండా అని వ్యాఖ్య**

**-ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం తప్పనిసరి అన్న విజయసాయి**



**విజయవాడ, అమరావతి, ఏపీ బ్యూరో, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని )** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో తాను ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీ జెండా, అజెండాను ప్రకటించే ముందు, రాష్ట్రంలోని సమస్యలను ప్రజల ముందు ఉంచుతానని స్పష్టం చేశారు. ఏపీకి ఇప్పుడు మూడో ప్రత్యామ్నాయం ఎంతో అవసరమని, ఈ విషయాన్ని ప్రజలకు వివరిస్తానని ఆయన తెలిపారు. విజయవాడలో సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.
రాష్ట్ర రాజకీయం మొత్తం రెండు పార్టీల చుట్టూనే తిరుగుతోంది
ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని విజయసాయిరెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయం మొత్తం రెండు పార్టీల చుట్టూనే తిరుగుతోందని, వైసీపీ, టీడీపీల మధ్య ఫ్యాక్షన్ తరహా యుద్ధం జరుగుతోందని ఆరోపించారు. ఈ పార్టీలకు పోలీసులు కూడా మద్దతు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.టీడీపీ, వైసీపీలు ఫ్యాక్షన్ కుటుంబ రాజకీయ పార్టీలని విజయసాయిరెడ్డి అభివర్ణించారు. ఆరు కోట్ల ప్రజానీకం, రాష్ట్ర సంపదను ఏ పార్టీ దోచుకోవాలనే హక్కు కోసం ఈ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రజలకు గోరంత, తమకు కొండంత" అన్నట్లుగా ఈ పార్టీల తీరు ఉందని, అందుకే రాష్ట్రానికి మరో రాజకీయ ప్రత్యామ్నాయం అవసరమని ఆయన నొక్కి చెప్పారు

# స్వయం ఉపాధికి ప్రోత్సాహం.. మహిళా సాధికారతకు చేయూత!

**- డి ఆర్ డిఏ - వెలుగు ద్వారా సబ్సిడీ రుణంతో కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ ప్రారంభోత్సవం**



**గుంతకల్లు, ( నేటి దర్శిని )** మండల పరిధిలోని కసాపురం గ్రామానికి చెందిన సఖి సంఘం సభ్యురాలు స్రవంతికి ప్రధానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (PMEGP) ద్వారా రూ.7 లక్షల విలువైన కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ కోసం రుణం మంజూరు కాగా, అందులో రూ.2.45 లక్షలు సబ్సిడీగా లభించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి చేతుల మీదుగా మిషన్‌ను ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగి, తమ కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దేవదాస్, ఏపీడి అయేషా, ఏటీఎం గుణశ్యాం, కమ్యూనిటీ ఆర్గనైజర్లు రామాంజనేయులు, అనిత, సుధాకర్, యానిమేటర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుమ్మనూరులో కన్నుల పండువుగా సుగాలి నాగమ్మ విగ్రహ ప్రతిష్ట



**చిప్పగిరి(ఆలూరు), సెప్టెంబర్ 8( నేటి దర్శిని )** ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, బిజెపి నాయకులు గుమ్మనూరు నారాయణ, తన సొంత వ్యయంతో గ్రామంలో సుగాలి నాగమ్మ దేవాలయం నిర్మించి నూతన విగ్రహ ప్రతిష్ట చేశారు. ఆదివారం, సోమవారాల్లో రెండు రోజులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గంగపూజ, హోమం, కలశాభిషేకం తదితర పూజ కార్యక్రమాలు, నిర్వహించి అమ్మవారి నూతన విగ్రహం గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి, వేద పండితుల మంత్ర పూజలతో సోమవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. రెండు రోజులుగా గ్రామంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అలాగే రెండు రోజు సోమవారం గుమ్మనూరు నారాయణ సొంత వ్యయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఇంత పెద్ద ఎత్తున ఆలయాన్ని నిర్మించి పూజాధి కార్యక్రమాలు చేపట్టడంతో, గుమ్మనూరు నారాయణను గ్రామ ప్రజలు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళి, కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ, రాష్ట్ర బిజెపి నాయకులు ఆదోని విట్టా రమేష్ అయ్య, ఆలూరు, గుంతకల్లు నియోజకవర్గం బిజెపి నాయకులు, గుమ్మనూరు ఫ్యామిలీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కసాపురం ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు వితరణ



**గుంతకల్లు, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని )** మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి కడప జిల్లా కొట్టాల గ్రామానికి చెందిన నాగసుబ్బయ్య, లక్ష్మీదేవి దంపతులు తమ వంతుగా సోమవారం రూ.50 వేల ను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని వారు ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ అధికారులు ఆ దంపతులకు స్వామివారి ప్రసాదం అందజేశారు.

## దొనకొండలో బీడీఎల్ పరిశ్రమలకు 2,500 ఎకరాల భూమి

-భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

-ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**ఒంగోలు, ప్రకాశం బ్యూరో, సెప్టెంబర్ 7 ( నేటి దర్శిని )** సోమవారం అమరావతి నుండి పరిశ్రమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువ రాజ జిల్లా కలెక్టర్లతో పరిశ్రమల స్థాపనకై అవసరమైన భూసేకరణ గురించి వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కంపెనీవారు దొనకొండలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు సంబంధించి 2500 ఎకరాల భూమిని కోరి ఉన్నారని దానికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన నగదును డిపాజిట్ చేయవలసిందిగా సంబంధిత యాజమాన్యానికి సూచించడం జరిగిందని వివరించారు. అందులో భాగంగా 86 కోట్ల రూపాయలను చెల్లించవలసి ఉందని యాజమాన్యానికి తెలియజేసినట్లు ఆయన తెలిపారు. సదరు భూమిని భారత డైనమిక్స్ లిమిటెడ్ నుండి డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కు అందజేయాలని సూచించి ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ ఎం ఏపీఐఐసీ మదనమోహన్ ఇతరులు పాల్గొన్నారు.



హాట్ పోజులతో మత్తెక్కిస్తున్న ప్రియా వారియర్..

# విజయ్ సేతుపతి, సాయిపల్లవి లుక్ అదిరింది.. టైటిల్ ఏంటో తెలుసా..?




తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయి పల్లవి. ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని తెలిసిందే. థగ్ లైఫ్ డిజాస్టర్ తర్వాత లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీకి Inji Vellam అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. లీడ్ పెయిర్‌పై డిజైన్ చేసిన మోషన్ పోస్టర్‌ను కూడా లాంచ్ చేశారు. ఈ చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీ డిజిటల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్, ఇండియా టాకీస్ బ్యానర్లతో కలిసి మద్రాస్ టాకీస్ తెరకెక్కిస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విజయ్ సేతుపతి ఇప్పటికే మణిరత్నంతో ఓ సినిమా చేశాడని తెలిసిందే. అయితే సాయి పల్లవి కెరీర్‌లో మణిరత్నంతో కలిసి చేస్తున్న తొలి సినిమా ఇదే. మరి బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల మధ్య ఉన్న మణిరత్నంకు ఈ రొమాంటిక్ డ్రామా ఎలాంటి కమ్ బ్యాక్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది

గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది.'వెట్రిమారన్ మేకింగ్‌స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు





# రకుల్ ప్రీత్ సింగ్ రీ-ఎంట్రీకి రెడీనా ..

-ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి, అసలు కారణం ఇదే!


సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్లుగా వెలిగిన వారు.. ఆ తర్వాత ఒక్కసారిగా సినిమాలకు దూరమై ప్రేక్షకులకు కనిపించకుండా పోతుంటారు. ప్రస్తుతం యంగ్ హీరోయిన్ల హవా కొనసాగుతుండటంతో పలువురు సీనియర్ హీరోయిన్లకు అవకాశాలు తగ్గుతున్నాయి. కొందరు పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలో స్థిరపడుతుండగా.. మరికొందరు బిజినెస్, ఇతర రంగాలపై ఫోకస్ పెడుతున్నారు. ఇదే సమయంలో ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. సినిమాలకు కొంతకాలంగా దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ వర్కౌట్స్ ప్రారంభించారు.జిమ్‌లో కష్టపడుతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. రకుల్ మళ్లీ సినిమాల్లోకి రాబోతున్నారా? అనే చర్చ మొదలైంది.రకుల్ ప్రీత్ సింగ్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కాలేజీ రోజుల్లోనే మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో హీరోయిన్‌గా సినీ ప్రయాణం ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో 'కెరటం' సినిమాతో పరిచయమైన రకుల్.. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' తో మంచి విజయాన్ని అందుకుని ఒక్కసారిగా టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారారు. అనంతరం పలువురు స్టార్ హీరోల సరసన నటించి వరుస అవకాశాలను సొంతం చేసుకున్నారు. తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న రకుల్.. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికల జాబితాలో చోటు సంపాదించారు. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్.. ప్రస్తుతం హిందీ చిత్రాలపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.తాను ప్రేమించిన బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని రకుల్ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత వ్యక్తిగత జీవితానికి కూడా సమయం కేటాయిస్తూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు.అయితే కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంతో అభిమానులు రకుల్ కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో తీవ్రమైన నడుము నొప్పి కారణంగా ఆమె కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. దీంతో వర్కౌట్స్‌కు కూడా దూరంగా ఉన్నారు.తాజాగా దాదాపు ఏడాదిన్నర విరామం తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ ప్రారంభించారు. నడుముకు బెల్ట్ ధరించి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను రకుల్ షేర్ చేశారు. వైద్యుల సలహా మేరకు సేఫ్టీ గేర్‌తో మళ్లీ వర్కౌట్స్ మొదలుపెట్టినట్లు ఆమె వెల్లడించినట్లు సమాచారం.

# ఆ రోజు హ్యాపీగా ఫీలయ్యా!

తమిళ, తెలుగు భాషల్లో హిట్ చిత్రంగా నిలిచిన 'సర్దార్'కు సీక్వెల్‌గా రూపొందిన 'సర్దార్-2' ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకురానుంది. కార్తి కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి పీఎస్ మిత్రన్ దర్శకుడు. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. ఈ సందర్భంగా శనివారం హీరో కార్తి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ ' దర్శకుడు 'సర్దార్' కథ చెబుతూ..లుంగీ ధరించిన గూఢచారి అని చెప్పినప్పుడు వెంటనే కనెక్ట్ అయ్యాను.తాగే నీళ్లు వ్యాపారం కాకూడదని ఓ గూఢచారి చేసిన పోరాటంతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సీక్వెల్‌లో చర్చించిన పాయింట్ తొలిభాగం కంటే పదిరెట్లు ప్రభావవంతంగా ఉంటుంది. 'సర్దార్' మళ్లీ ఎందుకు తిరిగొచ్చాడనే గొప్ప ఆలోచనతో దర్శకుడు సీక్వెల్ కథను తీర్చిదిద్దాడు. ఆరంభం నుంచి ముగింపు వరకు అద్భుతమైన యాక్షన్ ఘట్టాలుంటాయి. ఇందులో నేను తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయంలో కనిపిస్తా. ఇద్దరూ కలిసే ప్రయాణం చేస్తారు. రెండు పాత్రలు ఒకేసారి చేయడం సవాలుగా అనిపించింది. 'సర్దార్' రిలీజ్ తర్వాత నేను ఓ చోటుకి షూటింగ్‌కు వెళ్లాను. అప్పుడు ఓ ముగ్గురు విద్యార్థులు నా కారు వెనక వస్తూ 'వాటర్‌బాటిల్ ప్లాంట్స్‌ని మా ఊళ్లోకి రానివ్వం సర్' అంటూ గట్టిగా అరిచారు. ఆ రోజు చాలా హ్యాపీగా ఫీలయ్యాను. సినిమాలోని సందేశం స్కూల్ పిల్లలకు కూడా చేరువకావడం ఆనందంగా అనిపించింది. ప్రస్తుతం తెలుగులో 'హిట్-4' చేస్తున్నా. 'మార్షల్' సినిమా యాభైశాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది' అన్నారు.



# 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా?




నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది ప్యారడైజ్' క్లైమాక్స్‌లో భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్, సీజీ వర్క్ ఉంది. ఈ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదని, అందుకే విడుదల తేదీని వాయిదా వేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క క్లైమాక్స్ సీజీ వర్క్ కోసమే సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ జాప్యం జరుగుతోందని సమాచారం. ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ్' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ్' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది. ఇప్పటికే 'ప్యారడైజ్' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.


Published and Owned by Katta Hima Pavani Published 19-8-35A,6th Lane, Old Raja Rajeshwaripeta, Vijayawada, NTR district, Andhrapradesh-520001 Printed at Neti Darshini Publications H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505, Editor: Katta Hima Pavani, PRGI NO: APTEL/26/A5450